
సాక్షి
కాకినాడ
గురువారం । 10 । ఆగస్టు । 2023



మిగులు జలాల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం 2,55,396 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.45 అడుగులకు చేరింది.



ముగింపు దశకు పొగాకు కొనుగోళ్లు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ నెల 25వ తేదీన పొగాకు విక్రయాలు ముగియనున్నాయి.

8లో

సర్కారీ బడులు మరింత పక్కాగా..



పాఠశాలల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. మన బడి నాడు – నేడు పేరుతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చి దిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుంది.

8లో

24 గంటల్లో.. మందికి సాయం

'నేను విన్నాను... నేను ఉన్నాను' అని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నిరూపించారు. ఆపత్కాలంలో అండగా ఉంటానని చెప్పడమే కాదు... చేతలలో చేసి చూపించారు. తన వద్దకు వచ్చి ఆర్థికంగా సాయం అందించాలని కోరిన బాధితులకు 24 గంటలు తీరకుండానే సాయం అందేలా చర్యలు తీసుకున్నారు. మంగళవారం సాయం కోరగా, బుధవారానికి బాధితులకు చెక్కులందాయి. జిల్లాలోని గోదావరి వరద బాధితులను పరామర్శించేందుకు సీఎం జగన్ మంగళవారం ముమ్మిడివరం, పి.గన్నవరం నియోజకవర్గాలలో పర్యటించిన విషయం తెలిసిందే. తిరిగి వెళ్లిపోతున్న సమయంలో ముమ్మిడివరం మండలం

- సీఎం జగన్‌ను ఆర్థిక సాయం కోరిన బాధితులు
- వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి
- ఆగమేఘాలపై సాయమందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు

గురజాపులంక వద్ద వికలాంగులు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురు రోగులు సీఎం జగన్‌ను కలిశారు. తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమకు ఆర్థిక చేయూతనందించాలని కొందరు, వైద్య సాయం అందించాలని మరికొందరు కోరారు. 25 మంది వరకు బాధితులు సీఎం జగన్‌ను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరి బాధలు సావధానంగా విన్న సీఎం జగన్ వారికి ఆర్థిక సాయం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ఆదేశించారు. సీఎం ఆదేశించిన 24 గంటలలోగా బాధితులకు కలెక్టరేట్‌లో ఆర్థిక సాయం అందించారు. కలెక్టర్ శుక్లాతోపాటు ముమ్మిడివరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సాయం అందజేశారు. 24 మంది బాధితులకు రూ.37 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముమ్మిడివరం మండలం లాంకాఫ్ ఠాన్నేల్లంకకు చెందిన పాము వెంకటలక్ష్మి సాయం అందుకునేందుకు రాలేదని కలెక్టర్ శుక్లా తెలిపారు. మిగిలినవారికి ఆర్థిక సాయం అందించామన్నారు.

– సాక్షి అమలాపురం



మాటిచ్చారంటే...



ముమ్మిడివరం మండలం లంక ఆఫ్ ఠానేలంకకు చెందిన పాలెపు విజయరూపేష్ అనారోగ్యంతో బాధపడుతున్నానని వైద్య సాయం చేయాలని కోరగా రూ.లక్ష చెక్కు అందించారు.





ముమ్మడివరం మండలం కొమనాపల్లి గ్రామానికి చెందిన మల్లి ధనలక్ష్మి హృద్రోగ సమస్యతో బాధపడుతోంది. చికిత్సకు ఆర్థిక సాయం చేయాలని కోరగా సీఎం సూచన మేరకు రూ.లక్ష చెక్కు అందించారు.

అయినవిల్లి మండలం పొట్టిలంక గ్రామానికి పంటాడి వీరబ్రహ్మేంద్రస్వామి తన ఆరోగ్యం బాగోలేదని వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం చేయాలని కోరగా సీఎం సూచన మేరకు రూ.లక్ష చెక్కు అందించారు.









అయినవిల్లి మండలం తొత్తరమూడివారిపేటకు చెందిన నేదునూరి దుర్గావాణి కుమార్తె దివ్య హర్షిత హృద్రోగ సమస్యతో బాధపడుతోంది. చికిత్సకు ఆర్థిక సాయం చేయాలని కోరగా సీఎం సూచన మేరకు రూ.ఐదు లక్షలు చెక్కు అందజేశారు.

న్యూస్‌రీల్

సీఎం జగన్ పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

అమలాపురం రూరల్: కోనసీమ జిల్లా కేంద్రంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు సున్నా వడ్డీ రాయితీ నిధులు జమ చేసేందుకు శుక్రవారం అమలాపురం వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ పేర్కొన్నారు. స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదిక ఏర్పాట్లు బుధవారం రాత్రి ముఖ్యమంత్రి పర్యటన సమన్వయ కర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్‌తో కలసి వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా జిల్లా కేంద్రం అమలాపురం వస్తున్న సీఎం జగన్ పర్యటనకు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో సంఖ్యలో తరలిరావాలన్నారు. సీఎం జగన్ మహిళా పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలను వారి పేరున అమలు చేస్తున్నారని చెప్పారు. సీఎం సభలో సుమారు లక్ష మంది పాల్గొనేలా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తొలుత సభావేదిక వద్ద ముందస్తు భద్రతా తనిఖీ నిర్వహించారు. వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, వీఐపీ గ్యాలరీలు తదితర అంశాల పట్ల పలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ ఎస్.శ్రీధర్ వేదిక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి సూచనలు జారీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పిఠాపురం ఆర్వోబీకి రూ.39 కోట్లు విడుదల



ఎంపీ వంగా గీత

కాకినాడ: అత్యంత ప్రధానమైన పిఠాపురం ఆర్వోబీ కోసం ఎంపీ వంగా గీత చేసిన కృషి కార్యరూపం దాలుస్తోంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలస్థాయిలో అవసరమైన అనుమతులు సాధించడంలో ఆమె సఫలీకృతులయ్యారు. ఫలితంగా ఆర్వోబికోసం రూ.39కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం బుధవారం జీవో విడుదల చేయడంతో ఆ పరిసర ప్రాంత ప్రజల కష్టాలు తీరబోతున్నాయి. పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ రైల్వేగేటు పట్టణ, రూరల్, కొత్తపల్లి, తొండంగి మండలాల నుంచి ప్రయాణించే ప్రజలకు ఎంతో ముఖ్యమైన రహదారి. తరచూ గేటు మూయడం వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. రైళ్ళ రాకపోకలు పెరిగిన నేపధ్యంలో తరచూ రైల్వేగేటు మూతపడిన సందర్భంలో నరకయాతన పడుతున్నారు. రోజు ఈ ప్రాంతం మీదుగా 51 పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, 20 వరకు గూడ్స్ రైళ్ళతో కలిపి 71 రైళ్ళు రాకపోకలు సాగిస్తున్నారు.

ఆచారాలకు వారధులు నేటి ఆదివాసీలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ ప్రసాదరాజు తదితరులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఆదివాసీ యువత వారి పూర్వీకుల ఆచార వ్యవహారాలకు వారధులుగా నిలవాలని జేఎన్‌టీయూకే వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు అన్నారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో బుధవారం ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షత వహించి వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజుకు స్వాగతం పలికారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ 1982లో జెనీవా కేంద్రంగా యునైటెడ్ నేషన్స్ వర్కింగ్ గ్రూప్ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. ఈ ఏడాది 'ఆదివాసీ యువతే ప్రతినిధులుగా స్వీయ నిర్ణయాలతో మార్పు కోసం' అనే ఇతివృత్తాన్ని ప్రకటించారన్నారు. ఆదివాసీ ఆచార వ్యవహారాలకు వారధులుగా నేటి యువత ఉండడమే ఈ ఏడాది నినాదంగా పేర్కొన్నారు. ఆదివాసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన గిరిజన జిల్లాల వలన గిరిజనులు, ఆదివాసీ యువతకు మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు మరింత చేరువ అవుతాయన్నారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌డీ కోటేశ్వరరావు ఆదివాసీ దినోత్సవం ఆవిర్భావం, నేటి పరిస్థితులు, వారు ఐక్యంగా ఉండాల్సిన అవసరంను వివరించారు. డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవ దంపతులకు ఆర్థిక సాయం



వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద 976 మందికి రూ. 6.74 కోట్లు అందజేత

కాకినాడ సిటీ: ఈ ఏడాది ఏప్రిల్–జూన్ నెలల మధ్య వివాహం చేసుకుని అర్హులైన 976 మందికి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా రూ. 6.74 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాల కింద మూడో విడత ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, అధికారులు, నవ దంపతులు ఈ కార్యక్రమానికివర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, ఆపై వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించేందుకు ఆసరాగా నిలిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విభిన్న ప్రతిభావంతులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీతోఫా కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. బాల్య వివాహాలను నివారించి, పిల్లల చదువులను ప్రోత్సహించే లక్ష్యంతో పథకాలకు అర్హతలను నిర్దేశించినట్లు వివరించారు. ఏటా ఈ పథకాల కింద తొలి విడత లబ్ధిని ఫిబ్రవరిలో, రెండో విడత లబ్ధిని నవంబర్‌లో ప్రభుత్వం విడుదల చేస్తోందని కలెక్టర్ వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీవీ రమణమూర్తి, డీఆర్‌డీఏ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాజాకు నాయకుల పరామర్శ



మంత్రి రాజాను పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ, జక్కంపూడి గణేష్

తుని: రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజాను పలువురు ప్రముఖులు పరామర్శించారు. మంత్రి మాతృమూర్తి సత్యనారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైన సంగతి తెలిసిందే. కాగా బుధవారం తుని మండలం ఎస్.అన్నవరంలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, వైఎస్సార్ సీపీ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ తదితరులు సత్యనారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి రాజా, సత్యనారాయణమ్మ భర్త శంకర్రావులను పరామర్శించారు. తుని సిటీ వాకర్స్ క్లబ్, ది తుని ప్రెస్ క్లబ్, మాదిగ రక్షణ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరుగుల మోసే, డాక్టర్ తాడి ప్రకాష్ రత్నం తదితరులు రాజాను పరామర్శించారు.

వీరుల కీర్తి భావి తరాలకు స్ఫూర్తి

నా మట్టి–నా దేశం కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా, మాజీ మంత్రి కన్నబాబు

కాకినాడ రూరల్: వీరుల త్యాగాల స్ఫూర్తి భావి తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా పిలుపు ఇచ్చారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈనెల 20వరకు నిర్వహించనున్న నా మట్టి–నా దేశం (మేరీ మిట్టీ–మేరా దేశ్) కార్యక్రమాన్ని వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబుతో కలిసి ఆమె ప్రారంభించారు. వాకలపూడిలో సేకరించిన పవిత్రమైన మట్టితో కూడిన కలశం ప్రదర్శించారు. మట్టితో తయారు చేసిన ప్రమిదలతో దీపాలు వెలిగించారు. కన్నబాబు, జెడ్పీ సీఈఓ రమణారెడ్డి, డ్వామా పీడీ వెంకటలక్ష్మి, డీఆర్‌డీఓ పీడీ శ్రీరమణి, డీపీఓ విక్టర్, ఆర్డీఓ సత్యనారాయణ, డీఎల్‌డీఓ నారాయణమూర్తి,ఎంపీడీఓ స్వప్న, జెడ్పీటీసీ రామకృష్ణలతో కలిసి కలెక్టర్ పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వాకలపూడి పరిసర ప్రాంతాలకు చెందిన 13మంది వీరులను సన్మానం చేశారు. 75మీటర్ల పొడవున రూపొందించిన జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీ ఆకర్షించింది. చెరువు గట్టు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ వసుధ వందన్ కార్యక్రమం కింద అమృత వాటికల్లో స్థానికంగా ప్రత్యేకత కలిగిన 75రకాల మొక్కలు నాటుతామన్నారు. గ్రామాల నుంచి మట్టి కలశాలను మండల స్థాయికి తీసుకువెళ్తారన్నారు. మండలానికి ఒకరు చొప్పున ఈనెల 27, 28తేదీలలో ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో భాగస్వాములవుతారన్నారు. ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ నా మట్టి–నా దేశం స్ఫూర్తివంతమైన కార్యక్రమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భవాని, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టరు కృతికా శుక్లా, ఎమ్మెల్యే కన్నబాబు తదితరులు

స్టీరింగ్‌తో ఉపాధి బాట

- నిరుద్యోగ యువతకు అండగా ఆర్టీసీ
- హెవీ డ్రైవింగ్ స్కూళ్ల ద్వారా శిక్షణ
- చక్కని డ్రైవర్లను అందిస్తున్న సంస్థ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): నిశ్చింతగా గుండెల మీద చేయి వేసుకుని ప్రయాణించాలంటే ఆర్టీసీ బస్సు ఎక్కాల్సిందే. ప్రయాణికులను అంత భద్రతగా ఈ బస్సు డ్రైవర్లు గమ్యానికి చేరుస్తుంటారు. అందుకే చాలామంది ఆర్టీసీ బస్సులో ప్రయాణానికే ప్రాధాన్యత ఇస్తుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్టీసీ బస్సు అనగానే గుర్తుకు వచ్చేది సురక్షితమైన,సుఖవంతమైన ప్రయాణం. వేగం మరే ఇతర అంశాలపై దృష్టి పెట్టకుండా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఈ సంస్థ డ్రైవర్లు బస్సు నడపడం గమనిస్తుంటాం. ఎక్కువ మంది డ్రైవర్ల సర్వీసులో జీరో ప్రమాదాలను నమోదు చేసుకుంటారంటే అతిశయోక్తికాదు. దీనికి కారణం వారు నేర్చుకున్న డ్రైవింగ్ అలాంటిది మరి.

నాలుగేళ్లుగా ట్రైనింగ్

ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యం చేరవేస్తున్న ఆర్టీసీ నాలుగేళ్లుగా డ్రైవింగ్ శిక్షణ వైపు దృష్టి సారించింది. తద్వారా నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్‌కు బాట వేస్తోంది. భారీ వాహనాలను నడపడం ద్వారా ఉపాధి పొందాలనుకునే వారికి శిక్షణ ఇస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూళ్ల ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 2019 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజవకర్గాల్లో ఆర్టీసీ హెవీ వెహికల్‌లో డ్రైవింగ్ పాఠశాలలను ప్రారంభించారు.అందులో భాగంగా కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కూడా హెవీ డ్రైవింగ్ శిక్షణ కార్యాలయం ఏర్పాటుచేశారు. ఇందులో నామ మాత్ర ఫీజుకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇస్తున్నారు. 40 రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణలో డ్రైవింగ్‌తోపాటు వాహన చట్టాల గురించి అవగాహన కూడా కల్పిస్తున్నారు.



14వ బ్యాచ్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

శిక్షణానంతరం సర్టిఫికెట్లు

శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్‌తో పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తున్నారు. వారి జీవితానికి భరోసా కల్పిస్తున్నారు. ఇక్కడ డ్రైవింగ్ నేర్చుకుంటున్న అభ్యర్థులు భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో డ్రైవర్లుగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ రంగాల్లో ప్రాధాన్యం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకూ 14 బ్యాచ్‌లలో 224 మంది శిక్షణ పొందారు. ప్రస్తుతం 15వ బ్యాచ్ శిక్షణకు అధికారులు ఆసక్తిగల యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందగలిగారు.



క్రమశిక్షణతో కూడిన శిక్షణ..



హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో అభ్యర్థులకు సుశిక్షితులైన నిపుణులతో శిక్షణ అందిస్తున్నాము. క్రమశిక్షణ,అంకితభావంతో డ్రైవింగ్‌లో మెలకువలు నేర్పుతున్నాం. రోజూ తరగతి గదిలో పాఠాలతో పాటు గ్యారేజీలో ఇంజిన్ భాగాలపై అవగాహన కల్పిస్తున్నాం. జాతీయ రహదారులు,రోడ్డు ఎత్తు,పల్లం వంటి ప్రాంతాలలో డ్రైవింగ్ చేయడంలో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం.

– ఎం.రామారావు, డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్పెక్టర్.

ఇంజినీరింగ్ అయ్యాక నేర్చుకున్నాను



బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ అభ్యసించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. రవాణాశాఖ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్నాను. మరోపక్క ఇక్కడ డ్రైవింగ్‌లో శిక్షణ పొందాను.డ్రైవింగ్‌కు సంబంధించి అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన కలిగింది.

– జీవీవీ మహీధర్. సామర్లకోట

డ్రైవింగ్‌పై అవగాహన



కేంద్ర ప్రభుత్వ సంస్థలు లేదా డిఫెన్స్ రంగాల్లో డ్రైవర్ పోస్టుల నియామకాలు వచ్చినప్పుడు హెవీ లైసెన్స్ తప్పనిసరిగా అడుగుతున్నారు. డ్రైవింగ్‌తో పాటు లైసెన్స్ జారీకు ఆర్టీసీ అందిస్తున్న సేవలు వినియోగించుకున్నాను. ఇటువంటి వాటి ద్వారా నేర్చుకుంటే అవగాహన పూర్తిగా వస్తుంది.

– ఎస్.నాగిరెడ్డి. కాకినాడ

క్లుప్తంగా

ఆర్టీసీ బస్ ఢీకొని మోటారు సైకిలిస్ట్ మృతి


సత్యనారాయణ (ఫైల్)

అంబాజీపేట: ముక్కామలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్ ఢీకొని మోటారు సైకిలిస్టు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అయినవిల్లి మండలం నేదునూరు పెదపాలెంకు చెందిన ముషిణి సత్యనారాయణ (77) మోపెడ్‌పై ముక్కామలలోని తన సోదరుడు ఇంటికి వస్తున్నాడు. ఈ సమయంలో రాజమహేంద్రవరం నుంచి అమలాపురం వెళుతున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ మోటారు సైకిలిస్టు సత్యనారాయణను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. దాంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

కొత్తపల్లి: భార్యపై అలిగి ఒక వ్యక్తి పురుగు మందు తాగి మృతి చెందినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. రామచంద్రాపురానికి చెందిన ఇళ్ళ సంజీవరెడ్డి(45) ఎండపల్లి శివారున ఉన్న రాజు రొయ్యల చెరువు వద్ద గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపానికి గురై పురుగుమందు తాగి అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. అతని సోదరుడు ఇళ్ల దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామలింగేశ్వర రావు తెలిపారు.

తల్లీకుమార్తెల మృతదేహాలు లభ్యం



మృతులు సుహాసిని, జెర్సీ (ఫైల్)

రావులపాలెం: సహజీవనం చేస్తున్న మహిళను, కుమార్తెను గోదావరిలోకి తోసి పరారైన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గోదావరిలో చేపట్టిన గాలింపు చర్యల్లో తల్లీ కుమార్తెల మృతదేహాలను కనుగొన్నారు. ఈ నెల ఆరో తేదీ తెల్లవారుజామున రావులపాలెం గౌతమీ గోదావరి పాత బ్రిడ్జి పైనుంచి గుంటూరు జిల్లా తాడేపల్లికు చెందిన మహిళ సుహాసిని(36), ఆమె కుమార్తె ఏడాది చిన్నారి జెర్సీని ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఉలవ సురేష్ గోదావరిలోకి తోసేసి పరారైన విషయం తెలిసిందే. గల్లంతైన వారి ఆచూకీ కోసం రావులపాలెం పోలీసులు రెండు బోట్లపై నాలుగు రోజులుగా గాలించగా బుధవారం గంగవరం మండలం కూళ్ల వద్ద చిన్నారి జెర్సీ, కోటిపల్లిలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద తల్లి సుహాసిని మృతదేహాలు లభ్యం అయ్యాయి. వాటిని కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు రావులపాలెం ఎస్ఐ ఎం.వెంకటరమణ తెలిపారు.

సర్కారీ బడులు మరింత పక్కాగా..

- నేడు 'పేరెంట్ - టీచర్స్' సమావేశాలు
- మార్గదర్శకాలు జారీచేసిన విద్యాశాఖ



రాయవరం: పాఠశాలల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. మనబడి నాడు - నేడు పేరుతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుంది. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల కమిటీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. బోధనాభ్యాసన కార్యక్రమాలు, విద్యా ప్రమాణాల పెంపు అంశాల్లోనూ తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం పాఠశాలల సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు ఫార్మేటివ్, సమ్మేటివ్-1 పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో వారి అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలియజెప్పేందుకు గురువారం జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ - టీచర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలియజెప్పడం, సమస్యలు, లోపాలు ఉంటే సరిదిద్దుకునేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయి.

కోనసీమ జిల్లాలో పరిస్థితి ఇదీ..

2023-24 విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో 2021 సెప్టెంబర్ 22న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు. ఎస్ఎంసీ సమావేశాలు ప్రతి నెలా నిర్వహిస్తుంటారు. వీటితోపాటు ప్రధానోపాధ్యాయులు పేరెంట్స్ టీచర్స్ కమిటీలు సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సమావేశాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిపి నిర్వహించి, విద్యార్థుల ప్రగతిని వివరించాలి. ఈ సమావేశాలను ఆయా పాఠశాలల్లో సమయానుకూలంగా నిర్వహించుకునేవారు. అయితే ఫార్మేటివ్-1 పరీక్షల ఫలితాలను కచ్చితంగా తల్లిదండ్రులకు తెలియజెప్పేందుకు ప్రభుత్వం ఈ నెల 10న అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 1,572 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో కచ్చితంగా సమావేశాలు నిర్వహించి, సమావేశాల్లో చర్చించిన అంశాలను మినిట్స్ రూపంలో పొందుపర్చాల్సి ఉంటుంది. సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ముందుగా తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వాలి.

సమావేశాలకు సూచనలు ఇలా..

ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో క్లాస్ టీచర్, పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి. విద్యార్థుల వ్యక్తిగత ప్రగతిని తల్లిదండ్రులకు తెలిపి, సలహాలు అందించాలి. విద్యార్థుల పురోగతి, హాజరు, పిల్లల ప్రవర్తన, మూల్యాంకనం తదితర అంశాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించాలి. చర్చించిన అంశాలను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు (క్లాస్ టీచర్) రికార్డ్ చేసి, మినిట్స్ తయారు చేయాలి. తయారు చేసిన అంశాలను ఎంఈవో, డీఈవోకు పంపించాలి.

ప్రయోజనాలివే..

పాఠశాలతో సమాజం, విద్యార్థుల తల్లిదండ్రుల అనుసంధానానికి దోహదం చేస్తుంది. విద్యార్థుల పురోగతిపై క్రమం తప్పకుండా చర్చలు జరపడం వలన వారికి అందించాల్సిన సహకారం, రోజువారీ ఇంటి పనులు, పాఠ్య పుస్తకాల వినియోగం తదితరాలను తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. పాఠశాలల అభివృద్ధి, విద్యాపరమైన పురోగతిలో తల్లిదండ్రులు భాగస్వాములవుతారు. పిల్లల చదువు, పరీక్ష ఫలితాలు తెలుసుకోవడంతో పాటు, మధ్యాహ్న భోజనం అమలు తీరును తల్లిదండ్రులు స్వయంగా పర్యవేక్షించవచ్చు. ఫలితంగా పాఠశాలల్లో విద్యార్థుల్లో అభ్యసనా ప్రమాణాలు మెరుగుపడే అవకాశం కలుగుతుంది.

కచ్చితంగా నిర్వహించాలి



అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం పేరెంట్స్, టీచర్స్ కమిటీ సమావేశాలు కచ్చితంగా నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ సమావేశాల్లో అధిక సంఖ్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి. విద్యాభివృద్ధి, పాఠశాలల అభివృద్ధిపై చర్చించాలి.

– ఎం.కమలకుమారి, డీఈవో, అమలాపురం.

తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచాలి



పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉంటేనే పాఠశాలలు మరింతగా అభివృద్ధిని సాధిస్తాయి. ఇటీవల నిర్వహించిన పరీక్షలకు సంబంధించి వారి చిన్నారుల ప్రగతిని చర్చించడం ద్వారా తల్లిదండ్రులు వారి పిల్లల చదువుపై మరింత శ్రద్ధ కనబరుస్తారు.

– జి.నాగమణి, ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

రాయవరం: మండలంలోని చెల్లూరులో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన దేశాల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని రామచంద్రపురం ఇన్‌చార్జి డీఎల్‌పీవో ఎం.రామకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. శ్రీనివాస్ ప్రస్తుతం కపిలేశ్వరపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. శ్రీనివాస్ మండలంలోని చెల్లూరు, సోమేశ్వరం పంచాయతీల్లో కార్యదర్శిగా పనిచేశారు. చెల్లూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో శ్రీనివాస్ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ నిర్వహించారు. విచారణ నివేదిక ఆధారంగా పంచాయతీరాజ్ కమిషనర్ ఎ.సూర్యకుమారి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారన్నారు. ఉత్తర్వుల కాపీని శ్రీనివాస్‌కు అందజేసినట్లు డీఎల్‌పీవో రామకృష్ణారెడ్డి తెలిపారు.

యూనివర్సిటీ టాపర్‌గా చందన



పెదపూడి: మండలంలోని జి.మామిడాడ గ్రామానికి చెందిన డాక్టర్ సబ్బెళ్ల చందన పీజీ వైద్య విద్యలో 458 మార్కులతో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచింది. చందన ఆంధ్రా మెడికల్ కాలేజీలో పీజీలో సైకియాట్రీ కోర్సు చదువుతోంది. వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో 20 కాలేజీలుండగా చందన టాపర్‌గా నిలవడంతో పలువురు అభినందించారు. ఆమె పీఏసీఎస్ చైర్మన్ సబ్బెళ్ల అమ్మిరెడ్డి కుమార్తె.

ఉత్సాహంగా కోనసీమ అండర్–11 చెస్ పోటీలు


రాష్ట్ర అండర్-11 పోటీలకు ఎంపికయిన విద్యార్థులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

అమలాపురం రూరల్: కోనసీమ జిల్లా చెస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అండర్-11 చెస్ పోటీలు అమలాపురం లయన్స్ క్లబ్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన చిన్నారులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ పోటీల ద్వారా ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురను శ్రీకాకుళంలో జరుగనున్న రాష్ట్ర అండర్-11 పోటీలకు ఎంపిక చేసినట్లు కోనసీమ చెస్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థులు గుత్తుల వెంకట శివరామ్, పితాని ధ్యానసత్య కార్తీక్, గెద్దాడ దేవిఅక్షయ, నూకపెయ్యి హన్వికలకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు గోకవరపు మల్లికార్జున స్వామి, చిక్కాల సతీష్, తాడి శ్రీదేవి బహుమతులను అందజేశారు.

చోరీ కేసులో ముగ్గురికి జైలు

కాకినాడ లీగల్: బంగారు దుకాణంలో బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసులో ముగ్గురికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కాకినాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వి.లీలాశ్యామ్ సుందరి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కాకినాడ రూరల్ తూరంగి గ్రామానికి చెందిన తంగెళ్ళ శ్రీనివాసరావు, బోనుమడతల నాగేంద్రబాబుతో పాటు, కాకినాడ జ్యోతుల మార్కెట్‌వీధికి చెందిన రంకిరెడ్డి రఘుప్రసాద్ 2018లో పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర బంగారులో దుకాణంలో రాత్రి సమయంలో రూ.15 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు, రూ.8 వేలు విలువ గల వెండి ఆభరణాలు చేరీ చేశారు. దీనిపై బాధితులు పెదపూడి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కోర్టు విచారణలో వారిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

'నవోదయ' దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

అమలాపురం టౌన్: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 17వ తేదీ వరకూ గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి ఆదేశాల మేరకు ఈ పొడిగింపు జరిగిందని, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2024 జనవరి 20వ తేదీన జరగబోయే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని ఆయన సూచించారు.

ముగింపు దశకు పొగాకు కొనుగోళ్లు

- 51 మిలియన్ల కిలోల విక్రయాలు
- 25న ముగియనున్న అమ్మకాలు
- నేడు దేవరపల్లిలో ముగియనున్న వేలం
- కిలో గరిష్ట ధర రూ.283


దేవరపల్లి వేలం కేంద్రంలో జరుగుతున్న పొగాకు కొనుగోళ్లు

దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పండించిన వర్జీనియా పొగాకు కొనుగోళ్లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఐదు వేలం కేంద్రాల్లో 2022-23 సీజన్‌కు పొగాకు విక్రయాలు ఈ నెల 25వ తేదీన ముగియనున్నాయి. మార్చి 23న జిల్లాలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించి, ఇప్పటి వరకు 106 రోజులు వేలం నిర్వహించి పొగాకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది వేలం ప్రారంభం నుంచి ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. పొగాకు సాగు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మార్కెట్లో గరిష్ట ధర లభించింది. కిలో గరిష్ట ధర రూ.298కు చేరుకుంది. గరిష్ట ధరతో పాటు సగటు ధర కూడా ఆశాజనకంగా ఉండడంతో పొగాకు రైతుల పంట పండింది. నాణ్యత, రంగుతో సంబంధం లేకుండా ట్రేడర్లు పొగాకు కొనుగోలు చేశారు. వేలం కేంద్రానికి వెళ్లిన ప్రతి బేలు హాట్‌కేక్‌లా అమ్ముడు పోయింది. ఎకరాకు సుమారు రూ.2.50 లక్షల ఆదాయం వచ్చింది. దీనికి తగ్గట్టుగానే ఖర్చులు కూడా పెరిగాయని రైతులు అంటున్నారు.

51 మిలియన్ల కిలోల పొగాకు విక్రయం

జిల్లాలోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెంలోని రెండు వేలం కేంద్రాల్లో ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1,204 కోట్ల విలువ గల 51 మిలియన్ల కిలోల పొగాకు విక్రయాలు జరిగాయి. 12,772 మంది రైతులు, 23,170 హెక్టార్లలో పొగాకు సాగు చేశారు. 50.15 మిలియన్ల కిలోల పంట ఉత్పత్తికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చింది. అయితే అధిక దిగుబడులు వచ్చే వంగడాలను రైతులు సాగు చేయడం వల్ల ఉత్పత్తి దాదాపు 53 మిలియన్ల కిలోలకు చేరుకుంది. అదనంగా పండించిన పంటకు వేలం కేంద్రాల్లో ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అమ్ముకోవడానికి కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ అనుమతి ఇవ్వడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తొలగాయి. బ్యారన్‌కు 35 క్వింటాళ్ల ఉత్పత్తికి బోర్డు అనుమతి ఇవ్వగా, సుమారు 40 నుంచి 45 క్వింటాళ్లు దిగుబడులు వచ్చాయి. అదనపు పంట అమ్ముకోవడానికి బోర్డులో వసూలు చేస్తున్న ఐదు శాతం రుసుం రద్దు చేసి రైతులను ఆదుకోవాలని సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించారు. ఈ మేరకు కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు రైతుకు మిగిలాయి. లో గ్రేడు పొగాకుకు ఎన్నడూలేని విధంగా డిమాండ్ ఏర్పడింది. సాధారణంగా కిలో రూ.20 పలుకుతుంది. అటువంటిది ఈ ఏడాది రూ.240కు అమ్ముడుపోయింది.

నేడు దేవరపల్లి వేలం కేంద్రంలో ముగుస్తున్న అమ్మకాలు

దేవరపల్లి వేలం కేంద్రంలో గురువారం పొగాకు విక్రయాలు ముగిస్తున్నట్టు బోర్డు రీజనల్ మేనేజరు ఆదిశేషయ్య తెలిపారు. గోపాలపురంలో 20వ తేదీ, కొయ్యలగూడెంలో 23వ తేదీ, జంగారెడ్డిగూడెంలో 25వ తేదీన కొనుగోళ్లు ముగిస్తున్నట్టు ఆయన తెలిపారు.

A.P.COOPERATIVE OILSEEDS GROWERS' FEDERATION LTD.
D.No. 55-17, 2 to 4, 4th Floor, "C" Block, Road No.2, IDA, Autonagar, Vijayawada-7.
Ph.No.0866-2974545, Cell No. 9908523093, 9989743447

Lr.No. MK/CM/Trnspt/261/2023-24 Dated: 10-08-2023

TENDER NOTICE FOR TRANSPORTATION OF PACKED EDIBLE OILS BY ROAD.

Sealed tenders are invited from registered transport contractors for transportation of packed edible oils by road for a period of **ONE YEAR** from **Oil Packing Station, Kakinada / Sarvepally** to Our stock points in Andhra Pradesh and Telangana. Prescribed forms can be obtained from above address or Oil Packing Station, Vakalapudi, New Beach Road, Kakinada, Kakinada District / OPS, Sarvepally, Venkatachalam Mandal, SPSR Nellore district on payment of Cash of **Rs.1000/-** on all working days during the office hours from **10-08-2023 to 24-08-2023.** The completed tenders enclosing with **EMD by D.D. of Rs.1,00,000/-** should reach to our Head Office, Vijayawada on or before **12.00 Noon on 25-08-2023 and will be opened at 12.30 PM** on the same day. Tenders without **EMD or conditional tenders are liable for rejection.**

Sd/-
V C & Managing Director

అధ్యాపకుల సర్వీస్ పెంపుదలపై హర్షం


సీఎం జగన్‌కు కృతజ్ఞతలు


సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న వీసీ ప్రసాదరాజు, అధ్యాపకులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయసును 62 నుంచి 65 సంవత్సరాలకు పెంచిన సందర్భంగా జేఎన్‌టీయూకే ప్రాంగణంలో బుధవారం వీసీ కాన్ఫరెన్స్ హాలులో ఉపకులపతి జీవీఆర్ ప్రసాదరాజు యూనివర్శిటీ అధికారులు, అధ్యాపకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీనియర్ అధ్యాపకుల సేవలను వినియోగించుకునేందుకు వారి సర్వీస్‌ను పొడిగించడం హర్షణీయమన్నారు. అధ్యాపకుల పదవీ విరమణ వయసును మరో మూడేళ్లకు పెంచడం వల్ల యూనివర్శిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, డీఎస్‌టీ రీసెర్చ్ గ్రాంట్‌లు, కన్సల్టెన్సీ సేవలు, స్టార్టప్‌లు, వినూత్న ఆవిష్కరణలు చేపట్టేందుకు అవకాశం లభిస్తుందన్నారు. సీనియర్ అధ్యాపకులకు ఇది ఒక గొప్ప అవకాశమని, దీన్ని సద్వినియోగపర్చుకుని యూనివర్శిటీ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. అనంతరం యుసిఇకె టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.శ్రీనివాసులు, సీనియర్ ప్రొఫెసర్‌లు డాక్టర్ ఎస్.శ్రీనివాసకుమార్, డాక్టర్ వి.రవీంద్రనాథ్, డాక్టర్ పి.సుబ్బారావు, డాక్టర్ జి.పద్మజారాణి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌డీ డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యూసీఈకే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మరణించినా అవయవ దానంతో జీవించవచ్చు

డాక్టర్ గూడూరి సీతామహాలక్ష్మి


డాక్టర్ సీతామహాలక్ష్మిని సన్మానిస్తున్న డాక్టర్ భాస్కరరావు తదితరులు

రాజానగరం: మరణించిన తరువాత కూడా జీవించాలనుకునేవారికి అవయవ దానాన్ని మించింది మరొకటి లేదని అఖిల భారత అవయవ, శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధి, సావిత్రీభాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ గూడూరి సీతామహాలక్ష్మి అన్నారు. ప్రపంచ అవయవ దాన వారోత్సవాలలో భాగంగా స్థానిక జీఎస్ఎల్ జనరల్ ఆస్పత్రిలోని చరక ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జీఎస్ఎల్‌కి రాగానే ఎంతో ఆనందం వేసిందంటూ 2014లో తన తండ్రి కోరిక మేరకు ఆయన పార్థివదేహాన్ని జీఎస్ఎల్ వైద్య కళాశాలకు దానం చేసిన విషయాన్ని తెలియజేశారు. అందుకనే ఇక్కడకు రాగానే తండ్రి ఇక్కడనే ఎక్కడో ఉన్నారనే ఫీలింగ్‌తో మనస్సుకు ఎంతో ఆనందం వేస్తుందన్నారు. 2011లో తాను శరీర దానానికి ముందుకు వస్తే, అది చూసి తన తండ్రి కూడా తానూ శరీర దానం చేస్తానంటూ ముందుకొచ్చారన్నారు. అదే స్ఫూర్తితో శరీర దానం చేసే వ్యక్తుల కోసం సుమారు 12 లక్షల జనాభా ఉన్న విశాఖ వంటి నగరంలో ఏడాదిన్నరపాటు అన్వేషిస్తే, కేవలం 35 మంది మాత్రమే ముందుకు వచ్చారన్నారు. ఆరోజు దాతల కోసం తాము వెతుక్కుంటే, ఈరోజు దాతలే తమను వెతుక్కుంటూ వస్తున్నారన్నారు. వీరందరికీ అవసరమైన సర్వీసు ఇవ్వడానికి మా కార్యకర్తలు కష్టపడుతున్నా, ఎంతో ఇష్టంతో ఆ పనిచేస్తున్నారు. వైద్య కళాశాలలో మానవ దేహాలు అందుబాటులో ఉంటే నిపుణులైన వైద్యులను తయారు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. విశాఖలో రక్తదానాన్ని ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సుమారు 18 వేల మంది యువత రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. అనపర్తికి చెందిన నారాయణరెడ్డి ఒకే నెలలో 11 కార్నియాలను సేకరించాడంటూ ఆయన సేవలను అభినందించారు. ప్రజలలో చైతన్యాన్ని తీసుకువచ్చేందుకు ఈ నెల 13 వరకు శరీర, అవయవదానంపై ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పలువురు దాతలు శరీర దానం చేస్తామంటూ ముందుకు వచ్చి, పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతామహాలక్ష్మిని జీఎస్ఎల్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు సత్కరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టీవీఎస్‌పీ మూర్తి పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940 [B-319]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6061]

BUSINESS OFFER



■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9810515624, 8800496710 [DA-38443]

GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781998]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

Wanted

■ పార్ట్‌టైమ్ / ఫుల్ టైమ్, మంచి ఆదాయం. వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పనిచేయుటకు కావలెను. 18 సంగలు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ : 80962 25555 [R-1171858]

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Qul: 10th to PG, P/T-8,000/-, F/T-12,500/- Ph: 8143950799 [G-1993]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221507]

■ హరెకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ:18k హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899. [HA-476]

■ కాకినాడలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన కారు డ్రైవర్లు కావలెను. వివరాలకు ఫోన్ నం. : 9848739200, 9246696157 [HA-4333]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000-35000/ ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995374999 [HA-486]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11729]

■ ఈశ్వర హోమ్ హెల్త్‌కేర్‌లో పనిచేయుటకు అనుభవం గల నర్సులు (ANM / GSM / B.Sc.) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్. ✆ 73373 13349, 73373 13323 [B-395]

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422. [H-189278]

■ Wanted Marketing Vice Principal, Class Incharges, Admission Incharges Qualification: Any Degree. Salary: 12000/- to 20,000/-. Experienced Persons Preferrable (Male Only) Age: 25 to 45, Job Location: Rajahmundry. Master Minds College. Contact: 92487 33370 [G-4531]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ బ్యాంక్
జోనల్ ఆఫీస్, రాజమండ్రి
[illegible]
ఫోన్ నెం.: 0883-2439989 / 2477480, ఈ-మెయిల్ ఐడి: zorajahmundry@indianbank.co.in

బంగారు నగల వేలం ప్రకటన

[illegible]

క్ర. సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారు గ్రాంలో
		కాకినాడ బ్రాంచ్	
1	7178489189	[illegible]	51.0
2	7140941068	[illegible]	14.0
		పెద్దాపురం బ్రాంచ్	
3	6874109829	[illegible], 5-12-29, [illegible] పెద్దాపురం, కాకినాడ-533437.	116.9

తేది : 08.08.2023
ప్రదేశం : రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, రాజమండ్రి

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

Tender Notice No.01/APMSIDC/SE-RJY/TA/2023-24 Dated. 08.08.2023.
Tenders are invited through e-procurement platform for the following works from registered firms and contractors:

Sl. No.	Name of the work	Last Date of Receipt up to 02.00 PM
1	"Urgent repairs and day-to-day maintenance to OP & Administration Block (G+2) in Government General Hospital, Kakinada in Kakinada District"	19.08.2023.
2	"Electrical repairs and Renovations to Government General Hospital, Kakinada in Kakinada District."	19.08.2023.

Note: 1) The contractors/ firms desired to participate in the tenders should invariably get registered at free of cost on e-procurement platform in Website www.eprocurement.gov.in 2) The submission of both Technical bid with all enclosures and Price bid will be on the electronic procurement platform of Andhra Pradesh i.e. https://tender.apeprocurement.gov.in 3) Price Adjustment is applicable only as per G.O.Ms.No.94 of T. R&B (RI) Department Dated 16.04.2008 only for Steel & Cement and no other Price adjustment G.Os are applicable 4) APMSIDC may cancel the tenders at any time without assigning any reasons.

SUPERINTENDING ENGINEER
APMSIDC Circle, Rajamahendravaram.